దేశంలోనే బెస్ట్ సీఎం.. కేసీఆర్

బీసీ కుల వృత్తులకు ఆర్థిక సాయం పంపిణీలో మంత్రి మల్లారెడ్డి

జిల్లాలో ఇప్పటి వరకు 2,100 మంది లబ్ధిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం

మేడ్చల్, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): బీసీల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రి మల్లారెడ్డి బీసీ కుల వృత్తుల 200ల మంది లబ్ధిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని పంపిణీ అందించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, బీసీ కుల వృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ ఆర్థిక సహాయం పథకం ప్రారంభినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పొందిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా? ఏ రాష్ట్రంలో కూడా లేవని మంత్రి మల్లారెడ్డి అన్నారు.

లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి, జిల్లా అధికారి కేశురాం, చిత్రంలో తదితరులు

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని సౌకర్యాలతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే బెస్ట్ సీఎం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశురాం, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

హోదా పెంచడంపై ప్రభుత్వ నర్సుల హర్షం

గాంధీ దవాఖానలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ సంఘం ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 7: నర్సింగ్ వృత్తి గౌరవం మరింత పెంచేలా 'ఆఫీసర్' హోదా కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన సీఎం కె.చంద్రశేఖర్ రావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్ రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలంగాణ ప్రభుత్వ నర్సుల సంఘం ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు శనివారం గాంధీ దవాఖానలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటాలకు వారు క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ దవాఖానలు, పీహెచ్‌సీలలో ఇప్పటి వరకు ఉన్న స్టాఫ్ నర్సులను నర్సింగ్ ఆఫీసర్లుగా, హెడ్ నర్స్‌ను సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను ఇకపై చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా హోదాలుగా ఉన్నతీకరణ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ కుమార్, ఆర్ఎంఓ-1 డాక్టర్ జయ, డాక్టర్ రమేశ్, డాక్టర్ పద్మ, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ మేరి రోజలిన్, తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతుల కోసం రూ.32 లక్షలతో నిర్మించిన కవర్ షెడ్‌ను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఆంగోతు అనితా నాయక్, వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, డైరెక్టర్లు, మార్కెట్ ఉప సంచాలకులతో శనివారం కలిసి ప్రారంభిస్తున్న హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

- మలక్‌పేట, అక్టోబర్ 7

ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు డిజిటలైజేషన్ దోహదం

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, చిత్రంలో తదితరులు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 7: వైద్య రంగంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతగానో దోహదం చేస్తుందని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ పేర్కొన్నారు. ఈ మేరకు కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైద్య ఆరోగ్య రంగంలో డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఈ ప్రక్రియను ఉపయోగించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉన్నదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశి కళారెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యంలో డ్రోన్ టెక్నాలజీ, నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ ఆయుష్మాన్ భారత్ ఆధునిక యంత్రాల ద్వారా ఆరోగ్య పరిరక్షణ డిజిటలైజేషన్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ ప్రకియతో వ్యాధులను ముందే గుర్తించడం, టెలి మెడిసిన్ వంటి ఇ - సేవలను ఇప్పటికే రాష్ట్రంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి సుమారు 400 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసన్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ కె.భవాని, ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ అహ్మద్, జే కిరణ్మయి, ఉమారాణి, అనుపమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆనంద్, మిషా, శ్రీలత, విజయ శ్రీ, మారుతిరెడ్డి, ఎంపీహెచ్‌వో వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, బాబురావు, గిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాం

ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావును మర్యాద పూర్వకంగా కలసిన ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 7: బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావును ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, వి.శ్రీనివాస్, వంశీ ముదిరాజ్, సూర్యప్రకాష్, పవన్, నరేష్, చెందు పాల్గొన్నారు.

సీ డాక్ హైదరాబాద్‌లో టెక్ షో

కొత్త టెక్నాలజీపై ఇంజనీరింగ్ విద్యార్థులు అవగాహన

సిటీబ్యూరో, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): సీ డాక్ హైదరాబాద్ 25వ వార్షికోత్సవం నేపథ్యంలో టెక్నాలజీ షోను హర్డ్‌వేర్ పార్కులో సీ డాక్ కేంద్రంలో నిర్వహించారు. సీ డాక్ ఆర్ అండ్ డీ విభాగంలో పలు టెక్నాలజీలపై జరుగుతున్న అభివృద్ధి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు తెలియజేసేలా ఈ ప్రదర్శనను నిర్వహించామని అధికారులు తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటైన సీ డాక్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైయిన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, హై ఫరామెన్స్ కంప్యూటింగ్ (హెచ్‌పీసీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీలపై నిరంతరం పరిశోధనలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నాం. వాటికి సంబంధించిన అభివృద్ధి చేసిన అంశాలను ఇంజనీరింగ్ విద్యార్థుల కు తెలియజేసేందుకు టెక్ షో పేరుతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించామని, దీంతో వందలాది విద్యార్థులు పాల్గొని కొత్త టెక్నాలజీల్లో వస్తున్న అంశాలను తెలుసుకున్నారని తెలిపారు. వీటితో పాటు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలపై పలు కీలకమైన అంశాలను వారికి సీడాక్ నిపుణులు వివరించారు. స్మార్ట్ సిటీ, మొబైల్ సెక్యూరిటీ, డీప్ ఫెక్ డిటెక్షన్, ఆన్‌లైన్ లర్నింగ్, ఏఐ, ఎంల్‌లపై ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త విషయాలను తెలుసుకున్నారని తెలిపారు. పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 1200 మంది విద్యార్థులు, అధ్యాపకులు సీ డాక్‌లో ఆర్ అండ్ డీ కార్యకలాపాలతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, ఇంటర్న్‌షిప్, ఉపాధి, ఉద్యోగావకాశాలపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు.

ఆకట్టుకునే నగలు.. ఆకర్షించే డిజైన్లు

9వ తేదీ వరకు హై లైఫ్ బ్రైడ్స్ ఎక్స్ పో

బంగారు ఆభరణాలను సందర్శిస్తున్న నటీమణులు వర్ష, ఐశ్వర్య తదితరులు

మాదాపూర్, అక్టోబర్ 7: మహిళలు ఎంతగానో మెచ్చేటటువంటి సరికొత్త డిజైన్‌లతో కూడిన బంగారు ఆభరణాలు మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో కొలువుదీరాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నటీమణులు వర్ష, అర్చన రవి, ఐశ్వర్య ఉల్లింగల, మిస్ ఇండియా, ఏపీ 2022 లికిత యెలమంచిలి విచ్చేసి ప్రముఖ మోడల్స్‌తో పాటు నిర్వాహకుడు అభి డోమినిక్‌తో కలిసి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో దేశంలోని ప్రముఖ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్ల చేతుల మీదుగా రూపొందించబడిన వస్త్రాలు, ఆభరణాలు, గృహోపకరణ ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం, నటీమణులు మోడల్స్‌తో కలిసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.